


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం 02 జూన్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 09


# ఏదీ.. సన్నద్ధత!



- వర్షాలు పలకరించినా.. రైతన్నల్లో కలవరమే
- ఖరీఫ్ విత్తనాల కోసం అన్నదాతల ఆగచాట్లు
- ఇంకా జిల్లాకు రాని సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు
- పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాని పచ్చి రొట్టె ఎరువులు

**జిల్లాలో వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకడంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. గత మూడు రోజులుగా వరుసగా 21.0 మి. మీ,19.2మి. మీ, 17.8 మి. మీ వర్షపాతం నమోదయింది. దీంతో రైతులు దిక్కు పనులు మొదలుపెట్టారు. విత్తన సేకరణ పై కూడా దృష్టి పెట్టారు. ప్రధానంగా మెట్ట ప్రాంతాల్లో వర్షాధారంగా వేరుశనగ సాగు చేసే రైతులు విత్తనాల కోసం పరుగులు పెడుతున్నారు. సీజన్ ప్రారంభంలోనే పంటలు సాగు చేయాలని ఎదురుచూస్తున్నారు. అయితే వ్యవసాయ శాఖ మాత్రం రైతులకు అవసరమైన సబ్సిడీ విత్తనాల పంపిణీ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తొలకరి ప్రారంభమైనా ఇంతవరకు జిల్లాకు సబ్సిడీ విత్తనాల సరఫరా చేయలేదు. సబ్సిడీ పచ్చి రొట్టె ఎరువులు జీలుగలు, మినుములు, పెసలు వంటివి కూడా అందుబాటులో లేకపోవడం విశేషం.**

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

జిల్లాలో వర్షాలు ప్రారంభమయ్యాయి. నైరుతి రుతు పవనాలు ముందస్తుగానే పలకరించాయి. ఈ ఏడాదైనా ఖరీఫ్ పంటల సాగు సజావుగా సాగాలని ఆశలతో రైతన్నలు దుక్కిదున్నే పనిలో నిమగ్నమయ్యారు. విత్తన సేకరణకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రధానంగా వేరుశనగ విత్తనాల కోసం రైతులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రకటనాలతో ఉదరకొట్టే వ్యవసాయ శాఖ మాత్రం జిల్లా రైతన్నలు కావాల్సిన వేరుశనగ విత్తనాలు సిద్ధం చేయడంలో వెనకబడి పోయింది. సబ్సిడీ విత్తనాల ధరలు ఖరారు చేసి విత్తన కాయలు సిద్ధం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. సకాలంలో సబ్సిడీ విత్తనాలు ఇవ్వకుండా రైతన్నలతో ఆటలాడుకుంటోంది. ఖరీఫ్ సాగు ఆదిలోనే ఆటంకాలు కలిగించేలా వ్యవహరిస్తోంది. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. దీంతో జిల్లాలో అడపాదప వర్షాలు పడుతున్నాయి. జిల్లాలోని మెట్ట ప్రాంత రైతులు వర్షాధారంతో వేరుసెనగ పంటను సాగు చేయనున్నారు. దీంతో రైతుల డిమాండ్ దృష్ట్యా ప్రభుత్వం వివిధ రకాల వేరుశనగ విత్తనాన్ని సబ్సిడీతో సరఫరా చేస్తుంది. అందులో భాగంగా కే-6 రకం 3122 క్వింటాళ్లు, టీసీజీఎస్ రకం 297 క్వింటాల్, కదిరి లేపాక్షి రకం 200 క్వింటాల్, నారాయణి 1347 ఇలా మొత్తం జిల్లాకు 4966 కింటాళ్ల విత్తనం ప్రభుత్వం కేటాయించగా, అందులో కేవలం కే-6 రకానికి .. మిగతా 2పేజీలో

## యోగాతో ఇంటిల్లిపాదికీ
# యోగానందనం

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**




**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే ఇంటిల్లిపాదికీ యోగానందం, ఆరోగ్య భాగ్యం సొంతం అవుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. యోగాంధ్ర మసోత్సవాల్లో భాగంగా... ఆదివారం ఉదయం కడప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో కడప నగరపాలక సంస్థ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సుమారు 1000 కుటుంబాలకు చెందిన 4,365 మందికి మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలపై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై యోగాసనాలు వేసి జిల్లా ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఫ్యామిలీ యోగా కార్యక్రమానికి ఒక్కో కుటుంబానికి చెందిన పిల్లలు, తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ మొదలైన మూడు కెరగిరీలకు చెందిన 4,365 మంది హాజరై యోగాసనాలు వేయడం.. గర్వించదగ్గ విషయం అన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన .. మిగతా 2పేజీలో

## అనుమానంతో భార్యను చంపి...
# ఆత్మహత్య చేసుకున్న భర్త

**ఇరువురి మృతితో ఆనాధలుగా మిగిలిన చిన్నారులు**

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరులో అనుమానంతో భార్యను చంపి భర్త కూడా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న దారుణ ఘటన ఆదివారం వేకువజమున చోటుచేసుకుంది. చెన్నూరులోని కొత్త గాంధీ నగర్ కు చెందిన వల్లెపు నిత్యానంద్ అనే వ్యక్తి తన భార్య .. మిగతా 2పేజీలో




## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



## మూల్యాంకనంలో కూటమి ప్రభుత్వం ఘోర వైఫల్యం

3లో

## కెసి అక్రమ నిర్మాణాల తొలగింపు
# అమలు జరిగేనా..?



వార్త 5పేజీలో

# ఏపీ.. సన్నద్ధత!

(మొదటి పేజీ తరువాయి)



సంబంధించి 3250 క్వింటాళ్లను మాత్రమే మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఇవి కూడా ఇంతవరకు జిల్లాకు రాలేదు. ప్రస్తుతానికి పచ్చిరొట్ట విత్తనాలకు సంబంధించి 4567 క్వింటాళ్లకుగాను కేవలం 500 క్వింటాళ్ల జనుములు మాత్రమే వచ్చాయి. మిగతా జీలుగలు, మినుములు, పెసలతోపాటు అతి ముఖ్య మైన వేరుశనగ విత్తనం కూడా రాలేదు. సాగుకు అవసరమైన విత్తనాలు కనీస స్థాయిలో కూడా రాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్న వేరుసెనగ విత్తన కాయలకు ధరలకు ఖరారు చేసింది. వేరుశనగ విత్తన కాయలకు సంబంధించి 40 శాతం రాయితీ ఇవ్వనుండగా రైతులు వాటా 60 శాతం చెల్లించాల్సి ఉంటుంది. పచ్చిరొట్ట విత్తనాలకు సంబంధించి 50 శాతం సబ్సిడీని కేటాయించారు. ఇందులో జనుములు కిలో రూ. 123 రుపాయలుగాకా 50 శాతం సబ్సిడీ ఉంటుంది. అలాగే జనుములు కిలో రూ.109 కాగా రూ.54.5, పెసలు కిలో రూ.180 కాగా రూ.90 వంతున రైతులు చెల్లించాల్సి ఉంటుంది. జిల్లాలో వర్షాలు కురుస్తున్న ప్రభుత్వం కేటాయించిన సబ్సిడీ విత్తనాలు ఇంకా జిల్లాకు రాలేదని రైతుల ఆరోపిస్తున్నారు. వేరుశెనగ విత్తన కాయలు త్వరలోనే జిల్లాకు చేరుకుంటాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ సబ్సిడీ 40 శాతం కాగా రైతు వాటా 60 శాతంగా నిర్ణయించారని, విత్తనాలు కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకో వాలని అధికారులు చెబుతున్నారు. కే-6 రకం క్వింటా ధర రూ.9300 కాగా అందులో రూ.3720 ప్రభుత్వ రాయితీ పోగా రైతులు రూ.5580 చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా టీసీజీఎస్ రకం క్వింటా ధర రూ.9300 కాగా అందులో రూ.3720 ప్రభుత్వ రాయితీ పోగా రైతులు రూ.5580 చెల్లించాల్సి ఉంటుంది. ఇక నారాయణి రకం క్వింటా ధర రూ.9500 కాగా అందులో రూ.3800 ప్రభుత్వ రాయితీ పోగా రైతులు రూ.5700 చెల్లించాల్సి ఉంటుంది. అయితే అధికారులు వీటిని వెంటనే రైతులకు అందుబాటులోకి తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉంది.

## గీతా 'పఠనం అలవరచుకోవాలి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు చిన్నతనం నుంచి భగవద్గీతను పఠించడం అలవాటు చేసుకోవాలని ప్రముఖ కవి జింకా సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం స్థానిక గీతాశ్రమం రోడ్డులోని బ్రహ్మశ్రీ వేదాంతం లక్షణాచార్యుల శ్రమలో నెల రోజులుగా జరిగిన భగవద్గీత క్లాసులు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాతృశ్రీ రత్నమ్మ ఆధ్వర్యంలో నెల రోజులు పాటు జరిగిన భవద్గీత శిక్షణ శిబిరంలో వారు 12 ఆధ్యాయంలో శ్లోకాలను నేర్పించారు, సభకు మాతృశ్రీ రత్నమ్మ అధ్యక్షత వహిస్తూ భగవద్గీత అన్ని ప్రశ్నలకు సమాధాన%శీ% ఇస్తుందని విజ్ఞాన మార్గంలో నడిపిస్తుందని శ్లోకాలు నేర్చుకోవడం ద్వారా శోకాలు దూరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చార్టెడ్ అకౌంటెంట్ సాధు గోపాలకృష్ణ, మధుసూదన్ రెడ్డి రాధమ్మ కృష్ణ చైతన్య పాల్గొన్నారు విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని మచ్చ ప్రభాకర్ అవ్వరు దేవి ప్రసాద్, గుర్రం శివ పర్యవేక్షించారు.

# యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం!

### యోగాంధ్ర మసోత్సవాల్లో భాగంగా.. కడప వైఎస్ రాజారెడ్డి స్టేడియంలో యోగాసనాలు

### ఫ్యామిలీ యోగాలో పాల్గొన్న 4,365 మంది కుటుంబ సభ్యులు





(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. కడప నగరంలో "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్ తో నిర్వహించిన కార్యక్రమం నగర ప్రజల్లో నూతనోత్సాహం నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లిదండ్రులు, అవ్వతాతలు మొదలైన మూడు కేటగిరీలకు చెందిన కుటుంబ సభ్యులు కలిసి పాల్గొనడం ఆనందదాయకమైన విషయం అన్నారు.

**జూన్ 21 వరకు యోగాంధ్ర క్యాంపెన్ -2025..**

కాగా "యోగాంధ్ర క్యాంపెన్ -2025" మాసోత్సవాలు మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా ఈ ఆదివారం "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్ తో జిల్లాలోని అన్ని కుటుంబాలకు యోగాపై అవగాహన, యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు యోగా మంత్ గా నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో.. ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు.

ఈ కార్యక్రమంలో కడప మునిసిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, కడప ఆర్‌డిఓ జాన్ ఇర్విన్, జిల్లా పర్యాటక అధికారి సురేష్ కుమార్, స్టెప్ సీఈఓ సాయి గ్రేస్, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజలక్ష్మి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి, డిఎమ్ హెచ్ఓ డా.నాగరాజు, డిఎస్‌డిఓ జగన్నాథ రెడ్డి, ఆయుష్ నోడల్ అధికారి డా. మురళి తదితర జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, పలువురు ఉద్యోగులు, ఎన్జీవో ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్యను చంపి ఆత్మహత్య చేసుకున్న భర్త

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మీ కుమారిని అనుమానంతో ఉరేసి చంపాడు అనంతరం తానే ఆత్మహత్య చేసుకున్నాడు.బంధువుల సమాచారం మేరకు నిత్యానంద్ జీవనోపాధి నిమిత్తం కొన్నేళ్లుగా కువైట్ లో ఉండి ఇటీవలే కువైట్ నుంచి స్వగ్రామానికి తిరిగి వచ్చాడని వీరి సంసారంలో అనుమానం అనే పెనుభూతం ప్రవేశించింది. అప్పటినుంచి భార్య పై అనుమానంతో అప్పుడప్పుడు చిన్నపాటి గొడవలు పడేవారని తెలిపారు.భార్య పై అనుమానం పెంచుకున్న భర్త దారుణానికి ఒడిగట్టాడు.మృతులకు గంగా మేఘన (8), గంగా మౌనిక (5) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ కృష్ణారెడ్డి కేసు నమోదు చేసి శవపరీక్షల నిమిత్తం మృతదేహాలను కడప రిమ్స్ మార్చురికి తరలించారు. ఒకేసారి తల్లి తండ్రి ఇద్దరు మృతి చేందడంతో చిన్నారులు ఆనాధలు అయ్యారని బంధువులు కన్నీటి పర్యంతం అయ్యారు.దింతో కాలనిలో విషాదం ఛాయలు అలుముకున్నాయి.

## డీలర్ల వద్దనే రేషన్ పంపిణీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



కలసపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎగువ తంబళ్ల పల్లె డీలర్ అబీబ్ టిడిపి నాయకుడు పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి ఆయకట్టు ప్రెసిడెంట్ జి. వెంకటరెడ్డి దాదా హయత్ ఆధ్వర్యంలో డీలర్ ఇంటి వద్దనే రేషన్ బియ్యం సరుకులు పంపిణీ చేశారు అన్ని గ్రామ పంచాయతీలలో డీలర్ల వద్దనే రేషన్ సరుకులను పంపిణీ చేసిన రెవెన్యూ సిబ్బంది పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిప్యూటీ తాసిల్దారు మోహన్ రాజు ఆర్ ఐ సింధుజ గ్రామపంచాయతీ టిడిపి నాయకులు పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి ఆయకట్టు ప్రెసిడెంట్ జి వెంకటరెడ్డి వారు మాట్లాడుతూ ఎండియు వ్యవస్థ రద్దుతో రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేశామని ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి రేషన్ షాప్‌ల ద్వారా మళ్ళీ రేషన్ అందిస్తున్నామని రేషన్ షాపులకు వెళ్లలేని వృద్ధులకు, వికలాంగులకు రేషన్ డీలర్లే 5వ తారీకు లోపు వారికి ఇంటికి వద్దకు తీసుకొచ్చి రేషన్ అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి ఆయకట్టు ప్రెసిడెంట్ జి వెంకటరెడ్డి గ్రామపంచాయతీ టిడిపి నాయకులు దాదా హయత్ ఇల్లూరు నరసింహారెడ్డి ఎంబడి కిరణ్ ఫీల్డ్ అసిస్టెంట్ బోయిల్ల రాజు తెల్లగొల్ల శ్రీనివాసులు టిడివి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అదృశ్యమైన మహిళ ఆచూకి తెలిస్తే సమాచారం ఇవ్వండి



వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లెకు చెందిన పఠాన్ వాహిద (50)అనే మహిళ అదృశ్యం అయ్యిందని ఆచూకి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ నర్సింహులు తెలిపారు. వేంపల్లెలోని ఉర్దూ షాదీఖానా సమీపంలో నివాసం ఉంటున్న పఠాన్ వాహిదా అనే మహిళ మే 30వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు ఇంటి నుండి వెళ్లి పోయినట్లు చెప్పారు. మూడు రోజులు అవుతున్నా ఆచూకీ లేదని కాబట్టి ఎవరికైనా మహిళా ఆచూకి దొరికితే వేంపల్లె పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేయండి



వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లెలోని అమ్మవారిశాల వీధికి చెందిన మేడా సురేష్ అనే నా భర్తకు హై బిపితో బ్రెయిన్ స్ట్రోక్, బ్లడ్ లీకేజీకి దారితీసిందని వాటిని వైద్యం చేసేందుకు ఆర్థిక సహయం చేయాలని సురేష్ సతీమణి విజయ లక్ష్మి కోరారు. మూడు రోజుల క్రితం హై బిపితో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో బెంగళూరులోని సెయింట్ జోసెఫ్ ఆసుపత్రిలో సురేష్ చికిత్స పొందుతున్నాడు. తల శస్త్రచికిత్స కోసం వైద్య ఖర్చులకు రూ 15 లక్షలు అవుతుందని వైద్యులు చెప్పారని తెలిపారు. అంత మొత్తం తమ వద్ద లేవని అన్నారు. నా భర్తను కాపాడుకొనేందుకు ప్రాణ దాతలు సహకరించాలని కోరారు. తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఆర్థిక సహాయం చేసిన వారిని తాము మరిచి పోమని తెలిపారు. ఆర్థిక సహాయం చేసే ప్రాణ దాతలు 9866854919, 8309267025, 9866758484 నెంబర్లుకు ఫోన్ ఫే చేయాలని కోరారు.

# కడప నుండి యర్రగుంట్ల మీదుగా గుంతకల్లు ప్రత్యేక రైలు




**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** జూన్ 2వ తేదీ నుండి కడప - గుంతకల్లు మధ్య ప్రత్యేక ఎక్స్. ప్రెస్ రైలు నడుపు తున్నట్లు యర్రగుంట్ల స్టేషన్ మాస్టర్ తెలిపారు. కడప నుండి తిరుపతి మీదుగా విశాఖపట్నం వేళ్ళు తిరుమల ఎక్స్.ప్రెస్ ను కడప నుండి గుంతకల్లు వరకు సాధారణ ఎక్స్.ప్రెస్ నడుపుతున్నారు. 4 జనరల్ బోగీలాలో సాధారణ టిక్కెట్స్ తీసుకొని ప్రయాణం చేయుటకు అనుమతి లభించిది. గతంలో తిరుమల ఎక్స్ ప్రెస్ కడప నుండి సాధారణ ఎక్స్ప్రెస్‌గా కొండాపురం వరకు నీటిని నిపుకొనుటకు ఖాళీగా నడపవలసి వచ్చేది, యర్రగుంట్లలో రైలు సిబ్బంది డ్యూటీ మార్చుకొనుటకు ఉండేది కానీ ప్రయాణికులు ఎక్కుటకు అవకాశం ఉండేది కాదని యర్రగుంట స్టేషన్ మాస్టర్ జిలాన్ తెలిపారు. ఇప్పుడు కడప నుండి యర్రగుంట్ల, కొండాపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు ప్రాంతాలకు జనరల్ టిక్కెట్స్‌తో ప్రయాణికులకు అందుబాటులో రానుంది.

**సమయాలు:**

కడప-ఉదయం 7.45, యర్రగుంట్ల-8.13, కొండాపురం-8.39,తాడిపత్రి-9.13,గుత్తి-10.03,గుంతకల్లు-ఉదయం 11.15 గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయానం లో గుంతకల్లు-మద్యాహ్నం 13.30, గుత్తి-13.55, తాడిపత్రి-14.20,కొండాపురం-15.13, యర్రగుంట్ల-15.43, కడప-సాయంత్రం 17.15 గంటలకు సాధారణ ఎక్స్ప్రెస్‌గా చేరుకొని సాయంత్రం 17.45గం.లకు కడప-విశాఖపట్నం తిరుమల ఎక్స్‌ప్రెస్‌గా వెళ్తుంది.

## ప్రజల తరపున ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాంతియుత నిరసన వెన్నుపోటు దినం

### వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రజల తరపున ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాంతియుత నిరసన తెలిపే కార్యక్రమమే వెన్నుపోటు దినం అని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఈ విషయమై ప్రొద్దుటూరు పట్టణ, మండల, గ్రామ, రాజుపాలెం మండలంలోని గ్రామాల వైసిపి ఇంచార్జ్ లతో కలిసి స్థానిక ఆయన నివాసంలో గోడపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి ప్రజల కిచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. ఈ నేపథ్యంలో వైసిపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత సంవత్సరం ఎన్నికల ఫలితాలు వచ్చిన జూన్ 4వ తేదీన చంద్రబాబు చేతిలో మోసపోయిన పేద ప్రజల తరపున నిలబడి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాంతియుత నిరసన వ్యక్తం చేసేందుకు గాను వెన్నుపోటు దినం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత నిరసన వ్యక్తం చేయాలని ఇచ్చిన ఆదేశం మేరకు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని వివరించారు. ప్రజలకు జరిగిన మోసాన్ని వివరించి, వారందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.

## ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు!


### సిఐ నర్సింహులు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకొంటామని సిఐ నర్సింహులు చెప్పారు. ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ పై తొపుడు బండ్ల వ్యాపారులుకు సూచనలు ఇచ్చారు. అలాగే వాహనాలను తనిఖీ చేసి రికార్డులు లేని వాటికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలకు రికార్డులు సక్రమంగా ఉండాలని చెప్పారు. రికార్డులు లేని వాహనాలకు జరిమానాలు విధించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. లైసెన్సులు కలిగిన వారు మాత్రమే వాహనాలను నడపాలని చెప్పారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# ఆలోచన విధానంలో మార్పు తోనే అభివృద్ధి సాధ్యం - కదిరి ఎమ్మెల్యే వెంకటప్రసాద్

### ఘనంగా బిసి ప్రజా చైతన్య సమాఖ్య 15వ ప్రతిభా పురస్కారాలు పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆలోచన విధానంలో మార్పు తోనే అభివృద్ధి సాధ్యమని కదిరి ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ తెలిపారు. ఆదివారం స్థానిక గీతాశ్రమం వీధిలోని పద్మశాలీయ కళ్యాణ మండపంలో బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 15వ బిసి విద్యార్థుల ప్రతిభా పురస్కార పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆలోచన విధానంలో మార్పు చేసుకుంటేనే అభివృద్ధి చెందగలమన్నారు. ప్రపంచంలో కేవలం విజయం సాధించిన వారి మాటలే నమ్ముతారని, విజయం అనేది ధనం, స్థాయి, హోదా రూపంలో వుంటుందని వివరించారు. చదువు విచక్షణా జ్ఞానాన్ని అందిస్తుందని, చదువు ద్వారా సంగ్రహణాశక్తిని లభిస్తుందని వివరించారు. విద్యార్థులకు తల్లిదండ్రులే మార్గదర్శి అని తెలిపారు. తమ తరానికి టెక్నాలజీ అంతగా అందుబాటులో లేదని, కానీ ప్రస్తుతం విద్యార్థులకు టెక్నాలజీ చాలా బాగా అందుబాటులో వుందని, ఆ టెక్నాలజిని అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లలను మంచి మనుషులుగా తీర్చి దిద్దాలని, వారికి వెనుకబాటు తనాన్ని దరిచేయనీయరాదని సూచించారు. తాను చిన్నారులతో ఇలాంటి విషయాలు పంచుకోవాలనే ఈ కార్యక్రమంలో పాల్గొన్నానని వివరించారు. అనంతరం మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని తెలిపారు. విజయం ఎవ్వరికీ ఒక్కసారిగా రాదని, ఒక్కో మెట్టు ఎక్కుతూ విజయాన్ని ఆత్మవిశ్వాసంతో చేరుకోవాలని సూచించారు. ఉదాహరణకు తన విషయమే తీసుకుంటే తాను చిన్నతనంలోనే ఐఏఎస్ కావాలని లక్ష్యాన్ని నిర్దేశించుకొన్నానని, దాని కోసం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, అకుంఠిత దీక్షతో ముందుకు సాగి చివరికి ఈ లక్ష్యం సాధించానని వివరించారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఇష్టం లేని రంగాన్ని వారిపై రుద్దకుండా, వారికి ఇష్టమైన రంగంలోనే వారు అభివృద్ధి చెందేలా వారిని ప్రోత్సహించాలని తెలియజేశారు విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదిగిన అనంతరం సమాజాభివృద్ధికి పాటుపటాలని సూచించారు. కాగా కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు మాట్లాడుతూ బిసి లు ఐకమత్యంగా వుండి సమస్యలు పరిష్కరించుకొని రాజ్యాధికారానికి చేరువ కావాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థి దశలో క్రమశిక్షణతో వుంటూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. యువతను తల్లిదండ్రులు రాజకీయాల్లో కూడా రాణించేలా ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా 10, ఇంటర్, ఈఏపీ సెట్, నీట్, జేఈఈ లో ప్రతిభ కనబరిచిన దాదాపు 76 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 3000 రూపాయలను పురస్కారాల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు బత్తల వెంకటసుబ్బయ్య, బత్తల లింగమూర్తి, కొండయ్య, బడిగించల చంద్రమౌళి, జి.సి.పుల్లయ్య, బిసి ప్రజా చైతన్య సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# మూల్యాంకనంలో కూటమి ప్రభుత్వం ఘోర వైఫల్యం

### విద్యా శాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి - పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పదోతరగతి పరీక్ష పత్రాల మూల్యాంకంలో కూటమి ప్రభుత్వం ఘార వైఫల్యం చెందిందని కాబట్టి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించడంలో టిడిపి కూటమి, వైసీపీ పార్టీలు రెండు దొందూ దొందేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో పాఠశాల విద్యలో మూడు రకాల పాఠశాలలు వుండేవని చెప్పారు. దీంతో విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అందరికీ అనుకూలంగా వుండేవని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆరు రకాల పాఠశాలలుగా చేసిందని తెలిపారు. దానికి టిడిపి కూటమి ప్రభుత్వం తొమ్మిది రకాలుగా చేసిందని తెలిపారు. అందరికి అయోమయం, గందరగోళంలో పడివేసిందని అన్నారు.జగన్ ప్రభుత్వం పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమం రద్దు చేస్తూ జీవో 85 జారీ చేసిందని తెలిపారు. ఇది ఒక చారిత్రిక తప్పిదమని కాబట్టి తాము అధికారంలోకి వస్తే జీవో 85ను రద్దు చేస్తామని టిడిపి కూటమి ప్రజలకు హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారం లోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా జీవో 85 ఇప్పటి వరకు రద్దు కాలేదని అన్నారు. ఏ దేశం లో గానీ, ఏ రాష్ట్రం లో గానీ ఈ పరిస్థితి లేదన్నారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు ,ఒరిస్సా తదితర ఒరిస్సా తదితర రాష్ట్రాల్లో తెలుగు మాధ్యమం పాఠశాలలుండగా తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ లో, పార్టీ పేరులోనే తెలుగు దేశం అని వున్న పార్టీ పాలనలో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమం లేక పోవడం విడ్డూరం, సిగ్గు చేటు అన్నారు.ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తుందని చెప్పారు. టిడిపి పేరును ఇంగ్లీష్ దేశంగా మార్చడం సమంజసంగా ఉంటుందని చెప్పారు. పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం లో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని చెప్పారు. 66,463 మంది విద్యార్థులు రీకౌంటింగ్ కు లేదా రీ వాల్యుయేసన్ కు అప్లై చేసుకోగా 11175 మంది మార్కుల్లో తేడా రావడం గమనార్హం అన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన రామి శెట్టి సాయి కుందనకు 34 మార్కులు రాగా రీవాల్యూ యేసన్ తర్వాత 93 మార్కులు వచ్చినట్లు చెప్పారు. దీనిని బట్టి మూల్యాంకనం ఎంత అస్తవ్యస్థంగా జరిగిందో అర్థమవుతోందని తెలిపిరు. విద్యార్థి జీవితం లో పదవ తరగతి కీలకం అన్నారు. తప్పులు జరిగితే విద్యార్దులు, వారి తల్లి దండ్రులు తీవ్ర మానసిక క్షోభకు గురి అవుతారని చెప్పారు. కాబట్టి లోకేష్ తనకు తానుగా భాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలి, లేకుంటే ముఖ్య మంత్రి లోకేష్ ను మంత్రి మండలి నుంచి తొలగించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# వెన్నుపోటు దినం కాదు.. కత్తిపోటు దినంగా నిర్వహించుకోండి

### తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



కడప, మేజర్‌న్యూస్ : వైసీపీ నాయకులు ఈనెల 4వ తేదీన నిర్వహించనున్న వెన్నుపోటు దినం స్థానంలో కత్తిపోటు దినంగా పేరు మార్చి నిర్వహించుకుంటే అర్థవంతంగా ఉంటుందని ప్రజలు కూడా కూడా హర్షిస్తారని తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఆదివారం చంద్రశేఖర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల నాలుగో తేదీన వైసిపి పార్టీ నిర్వహిస్తున్న నిరసన దినం పై ఆయన బాణాలు స్పందించారు. తెలుగుదేశం పార్టీ అఖండ విజయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగబద్ధ పాలన అందిస్తుంటే చూడలేక ఐదేళ్లపాటు ప్రజా స్వేచ్ఛని హరించి నియంతలా వ్యవహరించిన వారు వేదాలు వల్లించడం ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు. వైసిపి తలపెట్టిన కార్యక్రమం ఆ పార్టీలో పదవులు పోయిన వారు మాత్రమే నిరసనలు ఉంటారని ప్రజా మద్దతు ఎంత మాత్రం లేదన్నారు. మహానాడు విజయవంతమవుతుందని ఊహించిన వైసీపీ పెద్దలు ఆ తరవాత జన విస్ఫోటనానికి బెదిరి వైసిపి నిరసన కార్యక్రమం తలపెట్టారన్నారు. ఏ పార్టీ అయినా గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా హామీలు అమలు చేస్తుందని, ఏడాదిలోపే అన్ని హామీలు అమలు చేసే ప్రభుత్వాలు దేశంలో ఎక్కడా ఉండవన్నది వైసిపి నాయకులు గ్రహించాలన్నారు. టిడిపిని విమర్శించే నైతిక హక్కు వైసిపి నాయకులకు లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాజోలి శివశంకర్ ప్రజాపతి పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు చెల్లించండి
# విద్యుత్ సంస్థకు తోడ్పడండి

### విద్యుత్ డిఈఈ శ్రీకాంత్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులు, గృహ వినియోగదారులు విద్యుత్ చార్జీలు చెల్లించండి, విద్యుత్ సంస్థకు తోడ్పడండి అని మైదుకూరు డివిజనల్ డిఈఈ శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం అ యన మాట్లాడుతూ మైదుకూరు, దువ్వూరు, చాపాడు, ఖాజీపేట, వనిపెంట సెక్షన్లలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ఛార్జీల పాత బకాయిలు చెల్లింపుకు ప్రత్యేకంగా తెలుపుతున్నామన్నారు. మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని పైన పేర్కొన్న ఐదు సెక్షన్‌ల పరిధిలో విద్యుత్ ఛార్జీల బకాయిలు అన్ని తరగతులలో మరీ ముఖ్యంగా వ్యవసాయ తరగతిలో అధిక మొత్తంలో ఉండటం ఉన్నతాధికారులు గమనించటం , వీటి వసూలు కొరకు ప్రత్యేక టీం లు ఏర్పాటుకు ఆదేశములు ఇవ్వటం జరిగినది. ఈ నెల 3వ తేదీ నుండి ప్రతి వారం నాలుగు రోజుల పాటు ఈ ప్రత్యేక టీం సభ్యులు ఉదయం నుండి సాయంకాలం వరకు పాత బకాయిల వసూలు కొరకు గ్రామములలో హాజరవుతారు. కనుక ఐదు సెక్షన్లలోని విద్యుత్ వినియోగదారులు మరీ ముఖ్యంగా రైతు సోదరులు ఎవరికి వారిగా తమ పేరు మీద , తమకు సంబంధించిన సర్వీసు మీద ఉన్న విద్యుత్ బకాయిలు చెల్లించటానికి వెంటనే మీ గ్రామ విద్యుత్ సిబ్బందితో మాట్లాడండి. మీ సర్వీసుకు విద్యుత్ సరఫరా తొలగించక మునుపే పాత బకాయిలు మొత్తం చెల్లించి రశీదు పొందండి. విద్యుత్ ఛార్జీలు సకాలంలో చెల్లించండి – సంస్థ సిబ్బంది నుండి మెరుగైన సర్వీసు పొందండి అని తెలిపారు.

# నీలం సంజీవ రెడ్డి గొప్ప పరిపాలనాదక్షుడు


### భారత రత్న ప్రదానం చేయాలి – డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** స్వర్గీయ నీలం సంజీవ రెడ్డి గొప్ప పరిపాలనా దక్షుడు, నీతికి,నిర్భీతికి నిలువుటద్దం అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి కొనియాడారు.సంజీవ రెడ్డి 29 వర్ధంతిని వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ సంజీవ రెడ్డీ క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొని నాలుగేళ్ళు జైలు జీవితం గడిపాడన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, లోక్ సభ స్పీకర్‌గా, రాష్ట్రపతిగా అనేక పదవులు అలంకరించి గొప్ప పరిపాలనా దక్షుడు అనిపించుకున్నారు. ఏపీసీసీ అధ్యక్షునిగా,ఏఐసీసీ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. స్వయం కృషి,స్వీయ ప్రతిభ తో ఒక సామాన్యుడు మాన్యుడు, అసామాన్యుడు కాగలడని,రైతు బిడ్డ రాష్ట్రపతి కాగలడని,పల్లెటూరి వాసి డిల్లీ నేత కాగలడని సంజీవ రెడ్డి నిరూపించారు. బస్సు రూట్ల విషయంలో సుప్రీం కోర్టు ప్రభుత్వానికి ప్రతికూలంగా వ్యాఖ్యలు చేసినందుకు ముఖ్య మంత్రి పదవికి రాజీనామా చేసి రాజకీయాలలో నైతిక విలువల కు పెద్దపీట వేసిన నీతిమంతుడు. శ్రీశైలం డ్యాం, నాగార్జున సాగర్,శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సంజీవ రెడ్డి మానస పుత్రికలు. ఔషధ మొక్కల్లో శ్రేష్టం సంజీవినీ మొక్క. రాజకీయ నాయకుల లో శ్రేష్ఠుడు సంజీవ రెడ్డి. ఆయన జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి అన్నారు. సంజీవ రెడ్డి కి భారత రత్న ప్రదానం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గం సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ,వెంకటేష్, మహబూబ్ బాషా, రామాంజనేయ రెడ్డి, ఉత్తన్న,నాగ రాజు, రమణ, వినయ్, బద్రి,వేమయ్య,వేమా రాజా, మదార్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ విద్యార్థులకు హాల్ టికెట్ల డౌన్లోడ్ ఇబ్బందులు లేకుండా చూడాలి

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలు రాసే విద్యార్థులకు హాల్ టికెట్లను మే 30వ తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోమని తెలియజేసింది. కానీ సాంకేతికంగా పలు రకరకాల సమస్యల వల్ల 31వ తేదీ ఉదయం నుండి డౌన్లోడ్ అవుతున్నాయి.కానీ అభ్యర్థులకు హాల్ టికెట్ డౌన్లోడ్ లో సమస్యలు తలెత్తుతున్నాయని ఎటువంటి ఇబ్బందు లు లేకుండా ప్రభుత్వం సవరించి అప్లై చేసుకున్న అందరికీ హాల్ టికెట్లు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. ఆదివారం బద్వేల్ పట్టణంలోని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూహాల్ టికెట్లు రెండు,మూడు సబ్జెక్టులు అప్లై చేసుకున్నవారికి ఒకటే వస్తుందని సర్వర్ యు హావ్ మే నాట్ సెలెక్ట్ ఎనీ పోస్ట్ అని చాలామందికి చూయించడం జరుగుతున్నదని తెలిపారు. అయితేడీఎస్సీఅభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు అప్లై చేసుకున్న వారికి ఒక పోస్టుకు మాత్రమే తేదీ సమయం చూపిస్తుంది. మిగిలిన పోస్టులకు హాల్ టికెట్లో ఎప్పుడు పరీక్ష ఉంటుంది సెంటరు సమయం వివరాలు తెలియట్లేదు అన్నారు. కావున వెంటనే అప్లై చేసుకున్న అభ్యర్థులందరికీ అన్నీ పరీక్షలకు హాల్ టికెట్లు ప్రభుత్వము అందుబాటులో పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కూడా తప్పులు దొర్లినట్టు రీవాల్యుయేషన్ తర్వాత తెలిసింది. అలాగే 45 రోజుల్లో పరీక్ష పెట్టడానికి సిద్ధపడిన ప్రభుత్వానికి కనీసం హాల్ టికెట్లను సిద్ధం చేసి వెబ్ సైట్ లో ఉంచడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. విద్యాశాఖ తప్పులు తడకల వల్ల ఇప్పటికే పర్సంటేజ్ సమస్యతో, వయస్సు సమస్యతో రాష్ట్రంలో లక్షలాదిమంది డీఎస్సీ పరీక్ష రాసుకునే అవకాశాన్ని కోల్పోయారని ఆరోపించారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్కేఆదిల్, జిల్లా నాయకులు ఎస్ ప్రవీణ్ కుమార్, పట్టణ నాయకులు యువరాజ్,ప్రసాద్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## జానపద నృత్యాలు...జనం కేరింతలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప శిల్పారామం లో జానపదం ఝల్లుమంది. సాంస్కృతిక కళా వేదిక పైన డ్రీమ్ మీడియా సుజాత వారి సహకారంతో కడప నగరానికి చెందిన అఖిల్ డాన్స్ అకాడమీ శాస్త్రీయ నృత్యాలు, పల్లె జానపదాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. గొబ్బియాలో గొబ్బియాలో... రాను రాను బొంబాయికి... వన్నెలాడే టిక్కులాడే లాంటి హుషారు గీతాలకు చిన్నారులు ఉత్సాహంగా నర్తించారు.తమ హావభావాలతో ఆద్యంతం ఆకట్టుకున్నారు.చప్పట్ల ద్వారా ప్రేక్షకులు చిన్నారులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణ లో నిర్వహించబడింది.

## పాములూరు హెచ్‌ఎంగా సౌభాగ్య లక్ష్మి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మండలంలోని పాములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా సౌభాగ్య లక్ష్మిని జిల్లా విద్యాశాఖ అధికారులు నియమించారు. తాళ్ళపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న సౌభాగ్య లక్ష్మిని ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో పాములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై బదిలీ చేశారు. ఈ మేరకు ఆది వారం పాములూరు హెచ్‌ఎంగా సౌభాగ్యలక్ష్మి పదవి బాధ్యతలు స్వీకరిం చారు. దీంతో ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు నాగ సుబ్బారెడ్డి ఆమెకు బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఇదే పాఠశాలలో 8 సంవత్సరాల పాటు ఉపాధ్యాయురాలుగా పని చేసి అదే పాఠశాలకు హెచ్‌ఎంగా వచ్చారు. ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక చక్రాయపేట మండల కన్వీనర్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యాయులు టివి రమణ పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో పోషక, ఆరోగ్య భద్రత



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** వికసిత కృషి సంకల్ప అభియాన్ 15 రోజుల కార్యక్రమంలో భాగంగా బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లేపల్లి సోమిరెడ్డిపల్లి పలుగురాళ్లపల్లి గ్రామపంచాయతీలో చిరుధాన్యాల పోషక మరియు ఆరోగ్య భద్రత అంశం ఆధారంగా కార్యక్రమం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి బాలకృష్ణ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు జాతీయ చిరుధాన్యం పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ బి సుబ్బరాయుడు మాట్లాడుతూ చిరుధాన్యాల రకాలు వాటి లక్షణాలు యాజమాన్య పద్ధతులు విలువ ఆధారిత జోడింపు చేయడం చీడ పీడల నివారణ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు మరో శాస్త్రవేత్త డాక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ రైతులు పంటలను సాగు చేసే ముందు తమ పొలంలో మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించి అందులో వచ్చే ఫలితాలను బట్టి సాగు చేసే పంటలకు పోషకాలను అందించాలన్నారు. కెవికె శాస్త్రవేత్త డాక్టర్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ దానిమ్మ,మిరప,అరటి,నిమ్మ బత్తాయి పంటల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. మొక్కలను ఎక్కడపడితే అక్కడ కొనుగోలు చేయకుండా నాణ్యమైన మొక్కలను కొనుగోలు చేసి మంచి దిగుబడులు సాధించాలన్నారు. అనంతరం వివిధ రకాల పంటలకు సంబంధించిన కరపత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్, గ్రామ వ్యవసాయ సహాయకుడు సాయి కుమార్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చంద్ర ఓబులరెడ్డి, మల్లె పల్లె సర్పంచ్ భర్త నారాయణ, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి రైతు సంఘం అధ్యక్షుడు ఊటుకూరు సిద్ధారెడ్డి, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# కెసి అక్రమ నిర్మాణాల తొలగింపు అమలు జరిగేనా..?

## జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతరు..!

## సమస్యపై నెలలు తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితులు





చెన్నూరు మేజర్ న్యూస్: కెసి కెనాల్ ఆయకట్టు భూమిలో అక్రమంగా నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని జిల్లా అధికారులు ఆదేశించిన కెసి అక్రమ నిర్మాణాల తొలగింపు అమలు జరగకపోవడం హాస్యాస్పదంగా మారింది. చెన్నూరు కేసీ కెనాల్ పరిధిలోని 836.-2 సర్వేనెంబర్లో తన 26 సెంట్లకు రస్తా కావాలని తనకు రస్తా లేకుండా కేసి భూమిని ఆక్రమించి అక్రమ కట్టడాలు జరిగాయని వాటిని తొలగించి తన భూమికి రస్తా ఇప్పించాలని చెన్నూరుకు చెందిన రైతు అంబవరం భాస్కర్ రెడ్డి, రమాదేవి గత ఏడాది జులై నెలలో గ్రీవెన్స్ ద్వారా కలెక్టర్ కు అర్జీ ఇవ్వడం జరిగింది. దీంతో స్పందించిన గ్రీవెన్స్ అధికారులు జిల్లా కేసీ కెనాల్ అధికారులకు, చెన్నూరు తహసీల్దార్,స్థానిక పంచాయతీ కార్యదర్శి అధికారులకు దీనిపై విచారణ జరిపి అక్రమ కట్టడాలు ఉంటే తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎట్టకేలకు స్పందించిన మండల అధికారులు,కేసి కెనాల్ అధికారులు కలిసి అప్పటి మండల సర్వేయర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో 20-8-2024వ తేదీన కొలతలు వేసి అక్రమ నిర్మాణం జరిగిందని ఎంత వరకు ఆక్రమణకు జరిగిందో అంత వరకు కొలతలు వేసి మార్కింగ్ ఇచ్చారు. ఆక్రమణకు గురైన అంత వరకు తొలగించేందుకు రంగం సిద్ధం అయింది.ఈ విషయంపై అక్రమదారునికి అక్రమ నిర్మాణాలను తనే తొలగించుకుంటారా.? లేక ప్రభుత్వం అధికారులతో తొలగిం చాల్సి ఉంటుందని రెండు నెలల క్రితం నోటీసులు జారీ చేశారు.పది రోజుల సమయం తీసుకుని ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని సదరు ఆక్రమణదానికి స్థానిక అధికారులు చెప్పారు.ఆక్రమణ జరిగిందని కొలతలు వేసి మార్కింగ్ ఇచ్చి 9 నెలలు గడుస్తున్నా మండల స్థాయి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు సందేహాలకు దారితీస్తోంది.అన్ని ఆధారాలతో ఆక్రమణకు గురైందని స్వయంగా ప్రభుత్వ అధికారులు గుర్తించినా కూడా ఇప్పటికీ అక్రమ నిర్మాణం తొలగించుకోకపోవడం ఆంతర్యం ఏమిటో అర్థం కాకుండా ఉందని సర్వత్ర విమర్శలకు గురవుతుంది. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే ఆక్రమించినట్లు తెలిసినా కూడా చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ అధికారులు కొలతలు వేసి అక్రమ నిర్మాణం ఇంతవరకు జరిగిందని మార్కింగ్ ఇచ్చిన ప్రదేశంలో రంగులతో తుడుపివేయడం.ఈ విషయాలపై స్థానిక అధికారులకు తెలియకపోవడం,ఎంత మేరకుప్రభుత్వ ఆదేశాలు, నిబంధనలపై అక్రమ నిర్మాణదారులకు గౌరవం,భయం ఉన్నాయో అర్థం అవుతుంది.ఈ విషయాలన్నింటిపై బాధితులు అంబవరం భాస్కర్ రెడ్డి, రమాదేవి 15 రోజుల క్రితం చెన్నూరులో జరిగిన సమావేశంలో స్వయంగా కలెక్టర్, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లగా దీనిపై విచారణ చేసి న్యాయం చేయాలని డిపిఓ రాజ్యలక్ష్మికి సంబంధిత పత్రాలను అప్పగించడం జరిగింది. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలను తొలగించి తన భూమికి దారి ఉన్నట్లు అధికారులు చేయాలని లేదంటే మళ్లీ నాలుగవ సారి కలెక్టర్ దృష్టికి గ్రీవెన్స్ సెల్ ద్వారా తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు బాధితులు తెలియజేస్తున్నారు.

# రేషన్ షాప్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మేజర్ పంచాయతీలో బెస్తవీది లోని 3 వ రేషన్ షాప్‌ను బద్వేల్ మాజీశాసన సభ్యురాలు విజయమ్మ ప్రారంభించారు. కూటమి నాయకులు, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో కార్డుదారులకు సరుకులు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను దుర్వి నియోగం చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎండియు వాహనాలను రద్దుచేసి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయ కుండా రేషన్ షాపుల వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ చేయా లని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నా రు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ షాపులను ప్రారంభించడం జరిగిందన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేస్తార న్నారు. కార్యక్రమంలో మేజర్ పంచా యతీ సర్పంచ్ యనమల సుధాకర్, కూటమి అభ్యర్థి బొజ్జరోషన్న, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు చేన్న రాయుడు, ఇమామ్ హుస్సేన్, మల్లికార్జున రెడ్డి, సత్యరాజు, నాయకులు పాల్గొన్నారు.

# జేవివి ఆధ్వర్యంలో కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కి ఉచిత కోచింగ్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎపి హైకోర్టు, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆర్ ఆర్ బి గ్రూప్ డి, ఎన్.టి.పి.సి ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ ని జూన్ 2 వ తేదీ నుంచి ఇవ్వనున్నట్లు జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జెవివి ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు జెవివి ఆఫీసు నందు పోస్టర్ రిలీజ్ చేశారు. కోచింగ్ కి రాదలచిన వారు 9705333305 ఫోన్ చేసి పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని తెలియజేశారు. అనుభవజ్ఞులైన టీచింగ్ ఫ్యాకల్టీతో కోచింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలియజేశారు.

# ఘనంగా ముగిసిన జ.వి.వే సమ్మర్ క్యాంప్




కడప సిటీ మేజర్ న్యూస్ విద్యా శాస్త్రంపై అవగాహన పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గత 15 రోజులుగా వేసవి వినోదం పేరిట జరుగుతున్న సమ్మర్ క్యాంపు ఈరోజుతో విజయవంతంగా ముగిసింది. ఈ సమ్మర్ క్యాంపు లో పిల్లలు తమ వేసవి సెలవులను విలువైనవిగా మలుచుకున్నందుకు జిల్లా అధ్యక్షులు సమీర్ బాష హర్షం వ్యక్తం చేశారు. ఆయన అధ్యక్షత వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు రవీంద్ర జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాల బయన్న గారు విచ్చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు సమాజ అవసరాలతో ముడిపడి ఉందని రానున్న సాంకేతిక, సాంస్కృతిక అవసరాల రీత్యా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. జె.వి.వి ప్రధాన కార్యదర్శిబాల బయన్న మాట్లాడుతూ ఇటువంటి వేసవి శిబిరాలు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని, పరిశీలనాత్మక శక్తిని, సృజనాత్మకతను పెంచడంలో దోహదపడతాయని తెలియ జేశారు. విజ్ఞానం సరదాగా ఎలా నేర్చుకో వచ్చు ఈ శిబిరం చూపించిందని పాఠశాల హెచ్.ఎం. అంజాద్ అలీ పేర్కొన్నారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు పలు శాస్త్రీ య ప్రయోగాలు, చిత్రలేఖనము, పాటలు ,మ్యాజిక్, ఓరిగామి మొదలైన అంశాలలో పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జ.వి.వే సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బమ్మ ,రిసోర్స్ పర్సన్స్ ప్రసాద్ రెడ్డి, శిరీష, రంగ నాయకులు, కామేశ్వరమ్మ, గఫూర్, సమీర్ బాష ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కష్టపడితేనే ఉద్యోగ సాధన సాధ్యం

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే యుటిఎఫ్ లక్ష్యం

## డీఎస్సీ ఉచిత శిక్షణ ముగింపు సభలో యుటిఎఫ్ నాయకులు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ప్రభుత్వం ఈనెల ఆరవ తేదీ నుంచి నిర్వహించే డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులు సాధించాలంటే మరింత కష్టపడాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం యుటిఎఫ్ భవన్‌లో 40 రోజుల పాటు డీఎస్సీ ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 24 నుంచి డిఎస్సీ అభ్యర్థులకు ఎస్జీటీలో ఉచిత శిక్షణను యుటిఎఫ్ ఇచ్చిందని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉపాధ్యాయ పోస్టులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్య కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు యుటిఎఫ్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో లేకుండా చేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే ప్రయత్నాలు ప్రస్తుత ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. విద్యను అందించే బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పిం చుకునే ప్రయత్నం చేస్తున్నదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని తెలిపారు. కారణాలు ఏమైనా ప్రస్తుత కూటమి ప్రభుత్వం డిఎస్సీ నిర్వహిస్తూ ఉన్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకోవడం కోసం, నవతరంలో చైతన్య స్ఫూర్తిని నింపేందుకు యుటిఎఫ్ ఈ ఉచిత కోచింగ్ నిర్వహించిందని తెలి పారు. వివిధ కోచింగ్ సెంటర్లలో శిక్షణ ఇచ్చే నిష్ణాతులైన ఫ్యాకల్టీతో ఇక్కడ ఉచిత శిక్షణ ఇప్పించామని తెలిపారు. సహకరించిన వీరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయ పోస్టులు సాధించాలని తాము కోరుతున్నామన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యాక యుటిఎఫ్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉన్న సమయాన్ని సద్విని యోగం చేసుకుని ఉపాధ్యాయ పోస్టులు సాధించాలని, రాకపోయినా నిరుత్సాహ పడవద్దని చెప్పారు. ఉద్యోగం సాధించేవరకు నిరంతరం ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమపై తమకు నమ్మకం ఉంటే ఏదైనా సాధిం చవచ్చని వారు తెలిపారు. డీఎస్సీ పరీక్ష రాసేటప్పుడు ఎలాంటి తడ బాటు పడవద్దని తెలిపారు. జిల్లాలో అనుకున్న స్థాయిలో కోచింగ్ సెంటర్లు లేవని, దీనిని దృష్టిలో పెట్టుకుని యుటిఎఫ్ ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. భవిష్యత్తు ఉపాధ్యాయులను యుటి ఎఫ్ తయారు చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నామని వారు పేర్కొ న్నారు. సమిష్టి కృషితో 40 రోజులపాటు నిర్వహించిన శిక్షణ విజయ వంతమైందని తెలిపారు. మరింత కష్టపడితే మీ శ్రమ వృధా కాదని చెప్పారు. యుటిఎఫ్ సహాధ్యక్షులు వై.రవికుమార్, జిల్లా కార్యదర్శి ఎస్.ఎజాజ్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపీనాథ్ మాట్లా డుతూ ఉచిత శిక్షణ సాధ్యమవుతుందా అన్న సందేహంతో ముంద డుగు వేశామని, చివరికి అభ్యర్థులకు తమ శక్తి మేర శిక్షణ ఇచ్చినట్లు తాము భావిస్తున్నామని తెలిపారు. పరీక్ష ప్రారంభమయ్యే వరకు గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తూ ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణా రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు సి.వనజా రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహారావు, శ్రీనివాసులాచారి, అభయ్, అనిల్ కుమార్, నరసింహులు, ప్రకాష్, బాష, గౌస్ పీర్, శిక్షణ తీసుకున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వల్ల పేదలకు మళ్లీ రేషన్ కష్టాలు

## వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఇందిరెడ్డి శంకర్ రెడ్డి

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి చంద్రబాబు గారూ ప్రజల ఇంటికే అందుతున్న సేవలపై మీకు ఎందుకు కక్ష?.. మళ్లీ పేదలకు రేషన్ కష్టాలు ఎందుకు తెస్తున్నారు?.. అంటూ వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఇందిరెడ్డి శంకర్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం ఆయన కడపలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం అంటే మంచి మనసుతో ఆలోచించి ప్రజల అవస్థలను తీర్చాలికానీ, వారిని కష్టపెట్ట డం సబబేనా? అంటూ నిలదీశారు. ప్రభుత్వ సేవల డోర్‌డెలివరీ విధానాన్ని సమాధి చేయడం విజన్ అవుతుందా? మరోవైపు వైయస్సార్ సీపీ తీసుకొచ్చిన 9,260 రేషన్ వాహనాలపై ఆధారపడ్డ దాదాపు 20వేలమంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పొట్టకొట్టడం, వారి కుటుంబాలను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసం?.. ఈ ప్రభుత్వానికి మానవత్వం ఉందా? పారదర్శకంగా ఇంటివద్దకే వచ్చి సేవలు అందిస్తూ, వరదలు, విపత్తు సమయాల్లో బాధితులకు మరిం తగా సేవలందించిన ఈ వాహనాలను తొలగించడం సరైనదేనా? పైగా ఈ సేవలందించిన వారిని ఉద్దేశిస్తూ వారు స్మగ్లర్లుగానూ, మాఫియా ముఠా సభ్యులుగానూ చిత్రీకరించేలా మీరు చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం సబబుగా లేవని ఆరోపించారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం రాకముందు ప్రతినెలా ఆహార భద్రత కింద పేదవాడికి హక్కుగా అందాల్సిన రేషన్ సహా ఎన్నో ప్రభుత్వ సేవలకోసం పడ్డ తిప్పలు అన్నీఇన్నీకావు. ఎండనక, వాననక క్యూలైన్లలో రేషన్ షాపులముందు పడిగాపులు పడేవారు. ఎప్పుడు రేషన్ ఇస్తారో, ఎంతసేపు రేషన్ ఇస్తారో తెలియక కూలీపనులు, ఇతరత్రా పనులు మానుకుని నిరీక్షిం చేవారు. ఈ క్రమంలో లబ్ధిదారులు వివక్షను, అవమానాలు ఎదుర్కొనేవారు, దోపిడీకి గురయ్యేవారు. సరైన తూకంతో, నాణ్యతతో సరుకులు అందుకున్న సందర్భం లేదు. ఈ కష్టాలు పడలేక కొంతమంది రేషన్ సరుకులు తీసుకోవడంకూడా మానేశారు. దీనిపై జగన్ పాదయాత్ర లో ప్రజలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే పాలనా సంస్కరణల్లో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాలు వాలం టీర్ల వ్యవస్థలతో పాటు, ఇంటివద్దకే రేషన్ అందించే డోర్‌డెలివరీని వైసీపీ ప్రభుత్వం ప్రారంభించింది. బియ్యం క్వాలిటీని పెంచి, మధ్యస్త సన్నబియ్యాన్ని, ప్రజలు తినగలిగే నాణ్యమైన, సార్టెక్స్ చేసిన బియ్యాన్ని ప్యాక్‌చేసి, రేషన్ వాహనాల ద్వారా ప్రతి ఇంటింటికీ అత్యంత పారదర్శకంగా అందించి దోపిడీకి అడ్డుకట్ట వేసింది. చంద్రబాబు నాయుడుని అడుగుతున్నాం రేషన్ డోర్‌డెలివరీని రద్దు చేయడం, పేదలను దోపిడీ చేయడానికి మళ్లీ ద్వారాలు తెరిచినట్టు కాదా? దేశం కొనియాడిన ఈ విధానాన్ని రద్దుచేసి ఏం సాధిస్తారని శంకర్‌రెడ్డి ప్రశ్నించారు. నెలకు రూ.10వేలు ఇస్తామంటూ వాలంటీర్లను మీ వైపు తిప్పుకుని ఎన్నికల్లో వాడుకుని, తీరా అధికారంలోకి వచ్చాక పచ్చి అబద్ధాలు ఆడుతూ వారిని రోడ్డుమీద నిలబెట్టారు. హేతు బద్ధీకరణ పేరుతో గ్రామవార్డు సచివాలయాలపై కక్ష కట్టి అందులో ఉన్న 33వేల శాశ్వత ఉద్యోగాలకు శాశ్వతంగా సమాధికట్టా రని ఆరోపించారు. గ్రామాల్లో అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ సేవలు, ఆర్బీకేలు, సచివాలయాలు ఇలా అన్నింటినీ నిర్వీర్యం చేశారు. గ్రామాల్లో, వార్డుల్లో డోర్‌డెలివరీ సంగతి పక్కన పెడితే, ఏకంగా ప్రభుత్వ సేవలు అందడంలో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఈ మూరపు చర్య కారణంగా, రేషన్ వాహనాల తొలగింపుతో వారి కష్టాలు మరింత పెరిగాయి. ఈ వాహనాలపై ఆధారపడ్డ 20వేల మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. కనీసం వారికి ప్రత్యామ్నాం కూడా చూడలేదు. మొత్తంగా మీరు అధికారంలోకి వచ్చాక వాలంటీర్లుగా పనిచేస్తున్న 2.6లక్షల మంది, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్, ఏపీ ఫైబర్ నెట్‌ల్లో తొలగించిన వాటితో కలిపితే మొత్తంగా 3 లక్షలమంది ఉద్యోగాలు కోల్పోయారు. ఏడాది పాలనలో ఇన్ని లక్షల కుటుంబాల పొట్టకొట్టడం మీకు మాత్రమే సాధ్యం చంద్రబాబు అంటూ ఇందిరెడ్డి శంకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు.




# కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆది వారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ..**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి "మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్" వెబ్ సైట్ నందు వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తా మన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకో వచ్చునన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం..**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగు తుందన్నారు. ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# వైసిపి నాయకునికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే...!



బద్వేల్ మేజర్ న్యూస్.. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు ఇంచార్జి వైసీపీ నాయకుడు బిజ్జం రమణయ్య సోదరుడు బిజ్జం శ్రీనివాసులు ఆకస్మికంగా తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఆదివారం ఆయన మృతదేహానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ సింగ సాని గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రమేష్ బాబు, బి కోడూరు మండలం సింగల్ విండో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, ప్రభాకర్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# డీఎస్సీ హాల్ టికెట్ల డౌన్లోడ్ సమస్యను పరిష్కరించాలి -డివైఎఫ్ఐ

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ హాల్ టికెట్లను మే 30వ తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోమని తెలియజేసింది. కానీ రకరకాల సమస్యల వల్ల 31వ తేదీ ఉదయం నుండి డౌన్లోడ్ అవుతున్నాయి.కానీ అభ్యర్థులకు హాల్ టికెట్ డౌన్లోడ్ లో సమస్యలు తలెత్తుతున్నాయని ఎటువంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం సవరించి అప్లై చేసుకున్న అందరికీ హాల్ టికెట్లు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ హాల్ టికెట్లు రెండు,మూడు సబ్జెక్టులు అప్లై చేసుకున్న వారికి ఒకటే వస్తుందని సర్వర్ యు హావ్ మే నాట్ సెలెక్ట్ ఎనీ పోస్ట్ అని చాలామందికి చూయించడం జరుగుతున్నదని తెలిపారు. అయితే డీఎస్సీ అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు అప్లై చేసుకున్న వారికి ఒక పోస్టుకు మాత్రమే తేదీ సమయం చూపిస్తుంది. మిగిలిన పోస్టులకు హాల్ టికెట్లో ఎప్పుడు పరీక్ష ఉంటుంది సెంటరు సమయం వివరాలు తెలియట్లేదు అన్నారు. కావున వెంటనే అప్లై చేసుకున్న అభ్యర్థులందరికీ అన్నీ పరీక్షలకు హాల్ టికెట్లు ప్రభుత్వము అందుబాటులో పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కూడా తప్పులు దొర్లినట్టు రీవాల్యుయేషన్ తర్వాత తెలిసింది. అలాగే 45 రోజుల్లో పరీక్ష పెట్టడానికి సిద్ధపడిన ప్రభుత్వానికి కనీసం హాల్ టికెట్లను సిద్ధం చేసి వెబ్‌సైట్‌లో ఉంచడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. విద్యాశాఖ తప్పులు తడకల వల్ల ఇప్పటికే పర్సంటేజ్ సమస్యతో, వయస్సు సమస్యతో రాష్ట్రంలో లక్షలాదిమంది డీఎస్సీ పరీక్ష రాసుకునే అవకాశాన్ని కోల్పోయారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.




# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

## పురపాలక కమిషనర్ రాముడు



పులివెందుల మేజర్ న్యూస్ యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవు తుందని పులివెందుల పురపాలక కమీషనర్ రాముడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమంలో యోగా గురువు వెంకట రామిరెడ్డి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి మానవ శరీరంపై యోగా ప్రభావం ప్రయోజనాలు గురించి తెలియ జేసి పలు యోగా ఆసనాలు వేయించడమైనది. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

## తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి



దువ్వూరు, మేజర్ న్యూస్ : కార్డుదారులకు వేసిన సరుకులు సక్రమంగా అందించాలని మైదుకూరు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు విభాగం అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దువ్వూరు మండలంలోని నీలాపురం గ్రామంలో రేషన్ షాప్ 28 ప్రారంభించారు.ఈ సందర్భంగా మైదుకూరు నియోజవర్గ రైతు అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి మాట్లాడుతూ రేషన్ షాపు డీలర్లు ప్రభుత్వా నియమ నిబంధనల ప్రకారం కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయాలన్నారు. రేషన్ పంపిణీకి సంబంధించి తూకంలో తేడాలు లేకుండా ఖచ్చితమైన తూకంతో సరుకులు ఇవ్వాలన్నారు. ప్రతి నెల 1 వతేదీ నుంచి 15 వరకు ప్రతి రోజు ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో ఉదయము 8.00 నుండి 12.00 గంటల వరకు మరియు సా. 4.00 గంటల నుండి 8.00 గంటల వరకు ఎఫ్.పి. షాపులను తెరిచి ఉంచాలని రేషన్ డీలర్లకు ప్రభుత్వం ఆదేశాల మేరకు పని చేయాలన్నారు. ఎఫ్.పి. షాప్ దగ్గర. పని వేళలు ధరలు, సరుకు నిల్వను సూచించే బోర్డును తప్పని సరిగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోరంట్ల రాఘవ, గాలి సూర్యనారాయణ రెడ్డి ,ముదుమాల బాలిరెడ్డి, జేష్ఠది సుబ్బరాయుడు, పల్లె లక్ష్మీ నరసయ్య, నారు బోయిన నరసింహులు, పిల్లి నాగ శివ, పిల్లి శివ, వెంకటరమణ, ఆంజనేయులు, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ పరిధిలోని నాగార్జున స్కూల్లో 1998-1999 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పులివెం దులలోని రాణి తో వద్ద ప్రతి ఒక్కరు కలిసి గెట్ టూగదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 10వ తరగతి పూర్తి చేసుకుని 25 సంవత్సరాలు గడుస్తున్న శుభ సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ లాగా గెట్ టుగెదర్ నిర్వహించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని, ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ప్రతి ఒక్కరూ నిక్ నేమ్‌లతో పిలుచు కున్నారు. తీపి జ్ఞాపకలను గుర్తు చేసుకొంటూ యోగ క్షేమాల గురించి ప్రస్తుతం ఎవరెవరు ఏ పరిస్థి తుల్లో ఉన్నారు అంటూ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ రెడ్డి, నారాయణ,ప్రకాష్, మల్లికార్జున్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, బాల గంగిరెడ్డి, జయ కుమారు, రఘు, చంద్రశేఖర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కార్డుదారులందరికి సకాలంలో రేషన్ పంపిణీ

### ఎర్రగుంట్ల ప్రభుత్వ చౌక దుకాణాలలో రేషన్ పంపిణీ ప్రారంభం.

### 1వతేది నుంచి 15వ తేది వరకూ రేషన్ పంపిణీ

### జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: నియోజవర్గ వ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికీ ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ చౌక దుకాణాలలో రేషన్ సకాలంలో పంపిణీ చేయడం జరుగుతుందని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రగుంట్ల పట్టణంలో ఉన్న సెల్ టవర్ బజార్, వినాయక నగర్ నందు ప్రభుత్వ చౌక దుకాణముల యందు రేషన్ పంపిణి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మంచే జరుగుతుందని పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం చేసిన పొర పాటున సరిదిద్దే కార్యక్రమం చేపట్టారన్నారు. గత ప్రభుత్వంలో ఐదు రోజులు మాత్రమే రేషన్ ఇచ్చి తరువాత మూసేవారని చెప్పారు. ప్రస్తుతం రేషన్ షాపులను 15 రోజులు ఇచ్చే విధంగా ప్రజలకు నాణ్యమైన బియ్యము, నాణ్యమైన నిత్యవసరాలను, ఇచ్చే విధంగా చేసిన ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల కూటమి ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు ఎర్రగుంట్ల మున్సిపాలిటీ స్టోర్స్ డీలర్లు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చెన్నారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే



బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేలు నియోజకవర్గం బి కోడూరు సర్పంచ్ ముని రెడ్డి పెదనాన్న రిటైర్డ్ విఆర్ఓ చెన్నారెడ్డి గారు ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం ఇంటికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మరియు బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ బి కోడూరు లోనిచెన్నారెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారుఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, సింగల్ విండో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మూల ఈశ్వర్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం పులివెందుల నియోజకవర్గ వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 4వ తారీఖు నిర్వహించబోవు వెన్ను పోటు దినం పోస్టర్లను పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైయస్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల నాలుగో తారీఖు పాత ఎమ్మెల్యే ఆఫీస్ వద్ద నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వ హించబోవు వెన్నుపోటు దినం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిస్తూ, కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేని కారణం గా ప్రజలను మోసం చేసి సూపర్ సిక్స్ అంటూ ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా తుంగలో తొక్కిన కారణంగా వీటిని నిరసిస్తూ, ఈనెల నాలుగవ తేదీన జరగబోవు కార్యక్రమానికి ప్రజలునాయకులు, కార్యకర్తలు ఈ కార్య క్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, లక్ష్మీ భార్గవి,వేముల మండలం వైకాపా నాయకులు, హేమాద్రి, చంద్ర మౌళి, భయపరెడ్డి, నాగేళ్ల సాంబశివరెడ్డి, బండి రామమోహన్ రెడ్డి, బాబు రెడ్డి, బలరాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మస్తాన్, డేనియల్ బాబు, పద్మనాభరెడ్డి, శ్రీరాములు, సంపత్ ఫక్రుద్దీన్, ఆదినారా యణ రెడ్డి, సూరి నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సకాలంలో రేషన్ పంపిణీ చేయండి

## డీలర్లకు తహసిల్దార్ అనురాధ ఆదేశం



పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఆదివారం ఉదయం మండల తహసిల్దార్ అనురాధ ప్రభుత్వ చౌక దుకాణంలో రేషన్ పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా కార్డుదారులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ చౌక దుకా ణాల్లో బియ్యం పంపిణీ ప్రతినెల 1.వ తేదీ నుండి 15.వ తేదీ వరకు డీలర్లు పంపిణీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షుడు ఎస్.పిజిఆర్ మాట్లాడుతూ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందని పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం చేసిన పొరపాట్లను సరిదిద్దే పనిలో ఉన్నారని , మీరు ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ లోపు రేషన్ ఎప్పుడైనా తీసు కోవచ్చని ప్రజలకు నాణ్యమైన బియ్యము నిత్యావసరాలను ప్రజలకు అందే విధంగా ఆదేశాలు ఇచ్చారని అందుకు ఆయనకు సభా ముఖం గా కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఇక ఈ కార్యక్రమం లో వెల్లటూరుకు చెందిన టిడిపి మహిళా నాయకురాలు అంజలి, అన్న మయ్య, వడ్డేమాని శివారెడ్డి, గోపులాపురం వెంకట్రా మిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, నీటి సంఘం చైర్మన్ ఎరికలరెడ్డి, వెల్లటూరు మాజీ ఎంపీటీసీ వెంకటేశు, పరమేశు, ప్రభుత్వ చౌక దుకాణం డీలర్ ఓబులేసు పాల్గొన్నారు.

# చలికాలంలో వేడివేడిగా సూప్



దువ్వూరు, మేజర్ న్యూస్ : రాగి (ఫింగర్ మిల్లెట్) ప్రకృతిలో దొరికే ఒక పోషక ఆహారం. రాగి సూప్ క్రమబద్ధమైన ఆహారంలో భాగంగా తీసుకోవడం అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీనిలో ప్రోటీన్, డైటరీ ఫైబర్, కాల్షియం, ఐరన్, ఇతర ముఖ్యమైన మినరల్స్తో నిండి ఉంటాయి. రాగి సూప్ శరీరానికి ఆరోగ్యకరమైన శక్తిని, పోషకాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది అన్ని వయసుల వారికి అనువైన ఆహారంగా నిలుస్తుంది. చలికాలంలో లేదా శరీరానికి తేలికైన ఆహారం కావాలనుకున్నప్పుడు రాగి సూప్ అత్యుత్తమ ఎంపిక. రాగి సూప్ శరీరానికి తక్షణ శక్తిని అందించడంలో సహాయపడుతుంది. అందులో ఉన్న కార్బోహైడ్రేట్స్ త్వరగా జీర్ణమవుతాయి.మరియు శక్తిని విడుదల చేస్తాయి. ఇది రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. రాగిలో అధిక పరిమాణంలో కాల్షియం ఉంటుంది. రాగి సూప్ ఎముకల బలాన్ని పెంచి ఆస్టియో పరోసిస్ వంటి ఎముకల సమస్యలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రాగి సూప్ తక్కువ బరువు ఉన్నవారికి శక్తిని అందిం చడంలో, బరువు పెరుగడంలో సహాయపడుతుంది. రాగిలో ఐరన్ అధికంగా ఉండటంతొ రక్తహీనతను నివారించడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. స్త్రీలు, గర్భిణీ స్త్రీలు లేదా రక్తహీనతకు గురైనవారు. ఈ సూప్ను ఆహారంలో భాగంగా చేర్చుకోవడం మంచిది. రాగి సూప్ ఉన్న ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇది అజీర్ణం, పొట్టకు సంబంధించిన సమస్యలను నివారించి, ఆరోగ్యకరమైన బౌవెల్ మూ మెంట్స్ను ప్రోత్సహిస్తుంది. రాగిలో సర్దునరాల పనితీరును మెరుగు పరిచే గుణాలు ఉన్నాయి. ఇది రక్తపోటు నియంత్రణకు సహాయ పడుతుంది, హైపర్టెన్షన్ ఉన్నవారికి మంచిది. రాగి సూప్ మెనోపాజ్ లేదా ఇతర హార్మోన్ల సమస్యలను ఎదుర్కొంటున్నవారికి ఉపశ మనం కలిగిస్తుంది. రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రాగి సూప్ను తక్కువ చక్కరతో తీసుకుంటే డయా బెటిస్ ఉన్న వారు కూడా దీన్ని ఆరోగ్యకరంగా ఆస్వాదించవచ్చు. రాగిలో అంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో టాక్సిన్లను తొలగించి చర్మ ఆరోగ్యం మెరుగుపరుస్తాయి. ఇది యాంటీ-ఏజింగ్ గుణాలతో కూడి ఉండటం వల్ల చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. రాగి సూప్ ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారం. ఇది శక్తి, పోషకాలు, ఆరోగ్యాన్ని అందించడంతో పాటు అన్ని వయసుల వారికి సరిపోయే ఆహారంగా నిలుస్తుంది.

## బలవంతపు బదిలీలను ఆపాలి యుటియఫ్ డిమాండ్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : బదిలీల పేరుతో ఉపాధ్యాయులను బలవంతంగా క్యాడర్ మారుస్తూ బదిలీ చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు తెలిపారు. ఆదివారం సాయంత్రం కడప డీఈఓ షేక్ శంషుద్దీన్ ను కలిసి అసంబద్ధ బదిలీలు ఆపాలంటూ ధర్నా నోటీసును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీల విషయంలో రాష్ట్ర విద్యా శాఖకు ఏ ఒక్క విషయంలోనూ స్పష్టత లేదని బదిలీల చట్టాన్ని చట్టు బండలు చేసిందని వారు తెలిపారు. ప్రిఫరెన్షియల్ క్యాటగిరి సంబంధించి వికలాంగులు, వితంతువులు, విడాకులు పొందిన టీచర్ల పట్ల దుర్మార్గపు విధానాలు తెచ్చి మానసిక క్షోభకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. బదిలీల విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయం వివాదాస్పదంగా ఉన్నదని, అవగాహన రాహిత్యంతో ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేయడమే లక్ష్యంగా, గత ప్రభుత్వ విధానాలను అనుసరిస్తూ ముందుకు వెళుతున్నట్లుగా ఉందని వారు తెలిపారు. ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్ తెలుగు మీడియం గణితంలో 48 మందిని, ఉర్దూ మీడియం లో 19 మందిని స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లో 41 మందిని మొత్తం 108 మంది సబ్జెక్టు టీచర్లను ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా బలవంతపు బదిలీకి దరఖాస్తు చేసి తీరాలంటూ ఆదేశాలు ఇవ్వడం దారుణమైన విషయమని వారు తెలిపారు.సబ్జెక్టు ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలకు మాత్రమే కేటాయిస్తూ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా ఎస్జిటి ఉపాధ్యాయులనే నియమించాలని వారు తెలిపారు.చట్టంలో లేని, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించని విషయాలను కనీస సమాచారం తెలియజేయకుండానే ఇష్టానుసారంగా గంట గంటకు కొత్త మార్గదర్శకాలను జారీ చేస్తూ గజిబిజి గందరగోళంగా బదిలీల ప్రక్రియను ప్రహసనంగా మార్చి వేస్తున్నారని తెలిపారు. 108 మంది ఉపాధ్యాయులకు లాంగ్ స్టాండింగ్ కాలేదు,సర్‌ప్లస్ కాలేదు,రీ అపోర్షన్ కు గురి కాలేదు, అసలు వీరికి బదిలీలతో సంబంధమే లేదు అయినా ఏకపక్ష నిర్ణయంతో బలవంతపు బదిలీకి గురి చేయడం జరుగుతున్నదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ అసంబద్ధ బదిలీలను ఆపి అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా బదిలీలు నిర్వహించాలని లేనిపక్షంలో కార్యాచరణ రూపొందించి ఉద్యమ బాట పెడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు వై రవికుమార్ కార్యవర్గ సభ్యులు జి.గోపీనాథ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పద్య పఠనం, జిరాఫీ చెస్ పోటీలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న సమ్మర్ పోటీలలో భాగంగా గురువారం విద్యార్థులకు పద్య పఠనం, జిరాఫీ చెస్ పోటీలు నిర్వహించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చదువుల బాబు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన పద్య పఠన పోటీలలో 29 మంది విద్యార్థులు పాల్గొనగా, రవీంద్ర హైస్కూల్ శ్రీనిధి, ఈశ్వర రెడ్డి నగర్ యంపియుపి స్కూల్ సుబ్బలక్ష్మి, హరిప్రియ, వసంతపేట మున్సిపల్ హైస్కూల్ లక్ష్మణ్, జిరాఫీ చెస్ పోటీలలు కోచ్ లు నాగార్జున, అరవింద్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించగా మాంటిస్సోరి హైస్కూల్ రేవంత్ విన్నర్ గా, రవీంద్ర హైస్కూల్ శ్రీనిధి రన్నర్ గా, మూడవ బహుమతి రవీంద్ర హైస్కూల్ యతేంద్ర సాధించారు.

# జొన్న రొట్టే కదా అని తేలిగ్గా తీసుకోకండి

### పోషక విలువలు అధికమంటున్న పరిశోధకులు.
### 10 రూపాయలకు రొట్టె - గ్రామాలలో అమ్ముతున్న రొట్టెలు





**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మధుమేహులకు మంచిదంటున్న డైటీషియన్లు, పోషక విలువలు అధికమంటున్న పరిశోధకులు జొన్న తింటే ఆరోగ్యం మిన్న జొన్న రొట్టెను ఒకప్పుడు పేదలు తినే ఆహారం. వరి అన్నం ఫేమస్ అయ్యాక వారూ జొన్నల వినియోగం తగ్గించారు. పల్లెల్లో ఇప్పటికీ చాలా ఇళ్లల్లో ఆహారంగా తీసుకునేది జొన్న రొట్టెనే. బి. కాంప్లెక్స్ విటమిన్స్‌కు తోడు ఫైబర్, విటమిన్ ఏ, విటమిన్ సి, క్రూడ్ ఫ్యాట్, అమినో యాసిడ్స్ ఇలా అత్యవసర పోషకాలు అధికంగా ఉండే ఆహారం జొన్న. ఆరోగ్యం మెరుగుపడాలంటే ఇది తప్పనిసరి. మధుమేహులకు ఇది చక్కటి భోజనం అని కూడా చెబుతున్నారు. నగరాలలో జొన్న రొట్టెలకు ప్రాచుర్యం ఇటీవల బాగా పెరిగింది. అంతకు ముందు హొటల్స్‌లో జొన్న రొట్టె కనిపించడం తక్కువే కానీ, పెరిగిన ఆరోగ్యాభిలాషులతో స్టార్ హొటల్స్ కూడా జొన్న రొట్టెను తమ మెనూలో జోడించాయిప్పుడు. వీధులలో రూ. 10లకే లభిస్తున్న జొన్నరొట్టె పలు హొటల్‌లలో వాటి స్థాయిని బట్టి రూ.30 నుంచి రూ.50 వరకూ చార్జి చేస్తున్నారు. ఏ రోటీ మంచిది. చపాతీ, రోటీ ఏదైనా తక్కువ కాలంలోనే తినేయాలి. లేదంటే అవి పాడైపోయే అవకాశాలున్నాయి. కానీ జొన్నరొట్టెకు ఆ ఇబ్బంది లేదు. కాస్త ఆలస్యమైనా దీనిని ఇబ్బంది లేకుండా తినేయొచ్చు. జొన్నరొట్టెలో ఉన్న రెండు రకాలలో ఒకటి కడక్ రోటీ. ఇది గట్టిగా ఉంటుంది. మరోటి సాఫ్ట్‌రోటీ! మెత్తగా ఉంటుంది. వేడిగా ఉన్నప్పుడే దీనిని తినేయాలి. కానీ కడక్ రోటీ అలా కాదు. కొన్ని వారాలైనా పాడయ్యే అవకాశాలు తక్కువగాఉంటాయి. దీనిని సంప్రదాయ పద్ధతులలో నిల్వ చేస్తే వీటి జీవితకాలం మరింత పెరుగుతుంది. మన నగరంలో జొన్న రొట్టెను వెజిటేబుల్ కర్రీ లేదంటే చికెన్ కర్రీ లాంటి వాటితో కలిపి తీసుకుంటుంటారు. కొంతమంది పచ్చడితో కలిపి కూడా తింటుంటారు. జొన్న అనగానే ముందుగా గుర్తొచ్చేది జొన్నరొట్టె, కానీ, పశువుల మేతకు కూడా జొన్నలు వాడుతుంటారు. అయితే, ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఓ అడుగు ముందుకేసి ఈ జొన్నతో సిరప్, ఇథనాల్, బయో ఫ్యూయల్ కూడా తీయొచ్చంటూ నూతన వంగడాలనూ సృష్టించారు. ఇంకో విశేషమేమిటంటే,దీని నుంచి ప్లాస్టిక్ కూడా తయారు చేయొచ్చని చెబుతున్నారు. పోషకాలు సమృద్ధిగా కలిగిన ఆహారం జోవార్. గ్లూటెన్ లేకపోవడం, పలు ఆరోగ్య ప్రయోజనాల కారణంగా న్యూ క్వినోవాగా దీన్ని పిలుస్తున్నారు. దీనిలో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ ఉండటం వల్ల మధుమేహులకు చక్కటి అవకాశంగా నిలిచింది. ఇది నెమ్మదిగా గ్లూకోజ్‌ను విడుదల చేస్తుంది. శాకాహారులకు ఇది అత్యుత్తమం. 100 గ్రాముల జొవార్‌లో 10.4 గ్రాముల ప్రోటీన్ ఉంది. మన శరీరానికి ప్రతిరోజూ అవసరమైన ఫైబర్‌లో 40శాతం ఇది అందిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ (ఎల్ డి ఎల్) తగ్గించడంలో సహాయపడటంతో పాటుగా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గ్లూటెన్ పదార్థాల ఎలర్జీ ఉన్న వారితో పాటుగా ఉదరకుహర వ్యాధి (సెలియాక్ డిసీజస్) ఉన్నవారికి ఇది మేలు చేస్తుంది. జొన్నలలో ఐరన్, కాల్షియం, విటమిన్ బి, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటివి ఉన్నాయి. దీనివల్ల చర్మం, జుట్టు,గుండె, ఎముకల ఆరోగ్యానికి కూడా ఇవి దోహదపడతాయి. జీర్ణక్రియనూ మెరగుపరుస్తుంది. జొన్నలను రోటీ రూపంలో మాత్రమే కాదు ఇడ్లీ, దోశ రూపంలో తినొచ్చు. ఊబకాయులు బరువు తగ్గేందుకు కూడా ఇది చక్కటి ఎంపిక.దువ్వూరు మండలంలో గడిపాడు, దువ్వూరు, కానగూడూరు, చింతకుంట,తదితర గ్రామలల్లో రొట్టెలు చాలామంది అమ్ముతున్నారు.

## ఋతుక్రమంలో మహిళాలు పరిశుభ్రత పాటించాలి

**వేంపల్లె, మేజర్‌న్యూస్ :**మహిళలకు నెల వారిగా వచ్చే ఋతుక్రమంలో పరిశుభ్రత అనేది పాటించాలని వైద్యులు లక్ష్మి ప్రియా, హైల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం లు పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని రాజీవ్ నగర్ కాలనీలో ఋతుక్రమంపై మహిళాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఋతుస్రావం అనేది మహిళాలకు సాధారణ ప్రక్రియ అన్నారు. 10 నుండి 14 సంవత్సరాల నుండి మొదలై 49 సంవత్సరాల వరకు ఆగి పోతుందని చెప్పారు. ఋతుస్రావం అయిన సమయంలో సాధారణంగా చేసుకొనే ప్రతి పనిని చేసుకోవచ్చు అన్నారు. ప్రతి రోజూ స్నానం చేసి శరీరాన్ని పరిశుభ్రతగా ఉంచుకోవాలని కోరారు. నాప్కిన్స్ ప్రతి 4 నుండి 6 గంటలకు ఒకసారి మార్చు కోవాలని కోరారు. నెలసరి సాధారణంగా 4 నుండి 5 రోజులు వుంటుందని తెలిపారు. కొంత మంది బాలికల్లో అసౌకర్యంగా ఉంటుందని చెప్పారు. ఛాతీలో నొప్పి, పొత్తి కడుపు నిండినట్లు అనిపించడం, కొంతమందిలో మలబద్ధకం అనేది ఉంటుందని చెప్పారు. ప్రతి నెలా సగటు 4 నుండి 5 రోజులు రక్తస్రావము జరుగుతుందని చెప్పారు. 5 రోజులలో 60 ఎంఎల్ రక్తం కోల్పోతారని చెప్పారు. ఒక వేళ నెలసరి క్రమబద్ధం అవ్వకపోతే దగ్గరలో ఉన్న గైనకాలజిస్టుతో చూపించుకోవాలని చెప్పారు. విశ్రాంతి, పోషకాహారం ఐరన్ కలిగిన ఆకుకూరలు, పండ్లు కూరగాయలు తీసుకోవాలని కోరారు. ఋతుస్రావం పట్ల మూఢనమ్మకాలు విడిచి పెట్టాలని కోరారు. శానిటరీ ప్యాడ్స్ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎంపిహెచ్ఇఓ ఫకృద్దీన్ , సూపర్ వైజర్ లు అరుణ దేవి, అంకయ్య, సిహెచ్ఓ బసయ్య, ఎఫ్ హెచ్ ఎస్ కౌన్సిలర్ .ప్రభావతి, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.